ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

గురువారం 10 సెప్టెంబర్ 2026

# ఉద్యోగుల గోస.. సీఎం భరోసా!

**6 డీఏలపై త్వరలో ప్రకటన.. పీఆర్సీ రిపోర్ట్ కూడా తొందర్లోనే!**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 10**



:ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించడంతో జేఏసీ ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెరిగిన పని ఒత్తిడి, ఉద్యోగ సంఘాల నేతలపై ఒత్తిడి వంటి అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటంతో జరుగుతున్న ఆర్థిక నష్టం, పీఆర్సీ కమిటీ నివేదిక ఆలస్యంపై ఉద్యోగుల ఆవేదనను వివరించారు. సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన సీఎం.. "ఉద్యోగుల పక్షాన ఉంటా.. ఒక్కో సమస్యను పరిశీలించి పరిష్కరిస్తా" అని హామీ ఇచ్చినట్లు ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు కే.గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రమణ్‌రెడ్డి తెలిపారు.

# రెట్రో లుక్ .. ఏఐతో రచ్చ రచ్చ..!





రెట్రో లుక్ ఫుల్ ఫైర్లో మల్కాజిగిరి సీపీ సుమతి

- 80s లుక్‌లో లీడర్లు..పోలీసు ఆఫీసర్లు సైతం ఫుల్ జోష్!
- ఇన్‌స్టా స్క్రోల్ చేసినా..ఫేస్‌బుక్ ఓపెన్ చేసినా..
- వాట్సాప్ స్టేటస్ చూసినా.. యాడ చూసినా 80s రెట్రో లుక్‌లే!
- నెటిజన్లు ఫుల్ ఫిదా

*ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 10:* ఏఐ పుణ్యమా అని ఇప్పటి ఫోటోలకు అప్పటి ఫీలింగ్ అద్దేస్తూ నెటిజన్లు పాత జమానాను కొత్త జనరేషన్‌కు చూపిస్తున్నారు. నిన్న మొన్నటి దాకా సినిమా హీరోలు, సామాన్య జనాలకే పరిమితమైన ఈ ట్రెండ్.. ఇప్పుడు లీడర్ల దాకా దూసుకొచ్చింది..



1980లో రెట్రోలుక్‌లో సీఎం రేవంత్ రెడ్డి



రెట్రోలుక్‌లో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

**లీడర్లు కూడా లైన్‌లో..**

సీఎం రేవంత్ రెడ్డి సైతం 80లో రెట్రో ట్రెండ్‌లో తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసి ట్రెండ్‌కు జై కొట్టారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు కూడా తమ రెట్రో లుక్స్‌తో నెటిజన్లను ఆకట్టుకున్నారు.

**పోలీసోళ్లు తక్కువేం కాదు.. ట్రెండ్‌లో మేమూ ఉన్నామంటూ!**

ఇక ఖాకీ డిపార్ట్‌మెంట్ కూడా.. "ట్రెండ్ మియాన్.. మేమేం తక్కువ?" అన్నట్టు రెట్రో రచ్చలోకి ఎంట్రీ ఇచ్చింది. తాజాగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి 80లో రెట్రో లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. "మేము ట్రెండ్ ఫాలో అవుతున్నాం" అంటూ మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ ఈ ఫోటోను షేర్ చేసింది. అంతే కాదు.. "80s అయినా.. ఇప్పుడైనా.. ఎప్పుడైనా యూనిఫామ్‌లో ఉన్న మహిళా పోలీసులకు సెల్యూట్ గౌరవం" అంటూ మెసేజ్ ఇచ్చింది.

**రెట్రో లుక్.. కానీ ఫుల్ ఫైర్!**

ఫోటోలో పాతకాలపు స్టైల్ కనిపించినా.. మెసేజ్ మాత్రం ఫుల్ మోడ్రన్ అంటూ మహిళా పోలీసుల ధైర్యం, నాయకత్వాన్ని హైలైట్ చేశారు. ఇక ఫోటో వైరల్ కావడంతో నెటిజన్లు కూడా ఫిదా అయితుర్రు. "సూపర్ మేడమ్!".. "అదిరిపోయింది!".. "80s లుక్ అదుర్స్!" అంటూ కామెంట్లతో సోషల్ మీడియాను ఊపేస్తుర్రు. మొత్తానికి.. కాలం మారినా.. ఫ్యాషన్ మారినా.. ట్రెండ్ మారినా.. ఖాకీకి ఉన్న క్రేజ్ మాత్రం తగ్గేదేలే!



**నిమజ్జనంపై నో నిషేధం.. పుకార్లకు హైడ్రా ఫుల్ స్టాప్!**

2లో



**స్పేస్‌లోనూ 'వసుధైవ కుటుంబకం'.. మోదీ ఫుల్ క్లారిటీ!**

2లో



**ట్రంప్ 'ఫ్రీ' పాలిటిక్స్.. అమెరికాలోనూ ఓటుకు నోటు కాదు.. డాలర్ల మాట!**

2లో



**భార్య లవ్‌కి భర్త ఓకే... ప్రియుడితోనే పెళ్లి!**

3లో

# అసెంబ్లీ రచ్చ.. ఢిల్లీ దాకా పంచాయితీ!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 10:**




తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన ఉద్రిక్తతలపై బీఆర్ఎస్ దండు ఢిల్లీ బాట పట్టింది. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవి తదితరులు హస్తినకు పయనమయ్యారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన పరిణామాలు, మహిళా ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఎదుర్కొన్న ఇబ్బందులపై జాతీయ స్థాయిలో పంచాయితీ పెట్టాలని బీఆర్ఎస్ డిసైడ్ అయ్యింది. రేపు ఉదయం జాతీయ మహిళా కమిషన్ , జాతీయ మానవ హక్కుల కమిషన్ అధికారులను కలిసి ఆధారాలతో ఫిర్యాదు చేయనున్నారు. ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంబిస్తోందన్న తమ ఆరోపణలను కమిషన్‌ల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం తదుపరి కార్యాచరణపై నేతలు క్లారిటీ ఇవ్వనున్నారు.

# తాతకు తగ్గ మనవడు..డాక్టరేట్‌తో దుమ్మురేపిండు!



అభినందిస్తున్న తల్లిదండ్రులు విజయ్ కుమార్, అనురాధ




ఓయూలో డాక్టరేట్ పట్టాఅందుకుంటున్న అముద సాయి కుమార్ బాబా

- ☞ అముద కృష్ణమూర్తి బాబా వారసత్వానికి మరో మైలురాయి..
- ☞ ఇంజినీరింగ్‌లో సాయికుమార్ బాబాకు డాక్టరేట్
- ☞ తండ్రి విజయ్ కుమార్ బాబా సేవల బాట....కొడుకు విద్యా బాటలో
- ☞ వంజరి సమాజానికీ గర్వకారణమని తారీఫ్..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 10:**

సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లో ప్రముఖ బట్టల వ్యాపారిగా, అప్పటి రాష్ట్ర వంజరి సంఘం ప్రతినిధిగా సేవలందించిన దివంగత అముద కృష్ణమూర్తి బాబా పేరు మరోసారి మారుమోగింది. ఆయన మనవడు అముద సాయికుమార్ బాబా ఉన్నత విద్యలో సత్తా చాటి తాతకు తగ్గ మనవడిగా నిలిచారు. ఇంజినీరింగ్ విభాగంలో ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ పట్టా సాధించి కుటుంబానికి గర్వకారణంగా నిలిచారు. తెలంగాణ వంజరి సంఘం ప్రస్తుత ఉపాధ్యక్షుడు ఆముద విజయ్‌కుమార్ బాబా (చిన్న కొండల్), అముద అనురాధ దంపతుల కుమారుడైన సాయికుమార్.. చిన్నప్పటి నుంచే చదువుపై ఫోకస్ పెట్టి ఉన్నత విద్యలో ముందుకు సాగారు. పరిశోధన రంగంలో కష్టపడి డాక్టరేట్ సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. గత మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై డాక్టరేట్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వంజరి సంఘం ప్రతినిధులు సాయికుమార్‌ను అభినందించారు. తాత సేవల బాటలో.. మనవడి విద్యా బాట అంటూ పలువురు ప్రశంసలు కురిపించారు. కృష్ణమూర్తి బాబా పేరు నిలబెడుతూ సాయికుమార్ సాధించిన ఈ విజయం కుటుంబానికే కాదు.. వంజరి సమాజానికీ గర్వకారణమని పలువురు తారీఫ్ చేస్తున్నారు.

# బీఆర్ఎస్ బిగ్ షాక్.. నలుగురిపై లైంగిక వేధింపుల కేసు!



**మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు..కేటీఆర్, హరీశ్‌రావు సహా నలుగురిపై సైఫాబాద్ పోలీసుల కేసు!**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 10**

:తెలంగాణ రాజకీయాల్లో మరో హైటెన్షన్ ఎపిసోడ్ చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిపై సైఫాబాద్ పోలీసులు లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. శాసనసభ గేటు వద్ద ఇటీవల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో విధుల్లో ఉన్న తన పట్ల అభ్యంతరకరంగా ప్రవర్తించి, లైంగికంగా వేధించారని ఓ మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు సమాచారం. అసెంబ్లీ వద్ద రచ్చకు కొనసాగింపుగా ఇప్పుడు కేసు ఎపిసోడ్ తెరపైకి రావడంతో తెలంగాణ పాలిటిక్స్‌లో మరోసారి గరం గరం చర్చ మొదలైంది.

## ఫామ్‌హౌస్ ఫైట్.. అసెంబ్లీ దాకా రచ్చ!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 10:**



అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం హాట్‌హాట్‌గా సాగింది. ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్షం తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్ అధ్యక్షతన ఫామ్‌హౌస్‌లో కుట్రలు చేసి సభను మూడు రోజులు అడ్డుకున్నారని ఆరోపించారు. అధికారులు, పోలీసులపై అనుచితంగా వ్యవహరించారని, స్పీకర్‌ను అభ్యంతరకరంగా దూషించారని విమర్శించారు. పోలీసులపై దాడి ఘటనను ప్రస్తావిస్తూ కేటీఆర్‌పై సీఎం సెటైర్లు వేశారు. ఇక ఎమ్మెల్యేలు సభకు డుమ్మా కొట్టొద్దని, చర్చల్లో తప్పనిసరిగా పాల్గొని నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించాలని స్పష్టం చేశారు. హాజరు శాతం తగ్గితే రాజకీయ భవిష్యత్‌పై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు.

## మహిళా పోలీసులకు స్పీకర్ భరోసా.. ఒత్తిళ్లకు బెదరకండి: గడ్డం ప్రసాద్‌కుమార్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 10:**



అసెంబ్లీ బందోబస్తు విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుళ్లతో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ నెల 7న అసెంబ్లీ పరిసరాల్లో బీఆర్ఎస్ ఆందోళన సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎదురైన ఇబ్బందులపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఎదురైన పరిస్థితులను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను సానుకూలంగా విన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహిళా సిబ్బంది సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని స్పీకర్ అభినందించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ సంయమనం పాటిస్తూ శాంతిభద్రతలు కాపాడటం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్య నిరసనల సమయంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాల్సిన తీరును గుర్తుచేశారు.

# స్కూళ్లకు ఫైర్ రూల్స్.. ఓవర్ యాక్షన్ వద్దు!

**చిన్న లోపానికే సీల్, కేసులా?.. డే స్కూళ్లకు సింపుల్ రూల్స్ కావాలన్న ట్రస్మా**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 10**



:పాఠశాలలకు స్పెషల్ ఫైర్ సేఫ్టీ రూల్స్ పెట్టాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సదుల మధుసూదన్ ప్రభుత్వాన్ని కోరారు. ఆస్పత్రులు, మాల్స్, పరిశ్రమలతో డే స్కూళ్లను ఒకే గాటన కట్టొద్దని అన్నారు. 15 మీటర్లకు మించిన భవనాలు, హాస్టళ్లున్న స్కూళ్లకే ఫైర్ ఎన్వోసీ తప్పనిసరి చేయాలని సూచించారు. చిన్న స్కూళ్లకు సరళీకృత విధానం, సెల్ఫ్ సర్టిఫికేషన్ ఛాన్స్ ఇవ్వాలన్నారు. ప్రతి స్కూల్లో ఫైర్ సేఫ్టీ మేనేజర్ బదులు శిక్షణ పొందిన టీచర్‌ను సేఫ్టీ కోఆర్డినేటర్‌గా పెట్టాలని కోరారు. చిన్న లోపాలకే కేసులు, జైలు, సీలింగ్ వద్దని సరిదిద్దుకునేందుకు టైమ్ ఇవ్వాలన్నారు. ఫైర్ అనుమతులకు ఐదేళ్ల రెన్యూవల్, సింగిల్ విండో విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మార్కెట్‌కు మిడిల్ ఈస్ట్ షాక్.. ఇన్వెస్టర్లకు ఫుల్ టెన్షన్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 10:**



వెస్ట్ ఏషియాలో జియోపాలిటికల్ టెన్షన్.. క్రూడ్ ఆయిల్ భగ్గుమంటుండటంతో దేశీ స్టాక్ మార్కెట్‌కు కిక్కు తగ్గింది. గురువారం రోజంతా స్వల్ప హెచ్చుతగ్గుల్లో సాగిన బజార్.. చివరికి నష్టాల్లోనే క్లోజ్ అయ్యింది. సెన్సెక్స్ 67.56 పాయింట్లు కోల్పోయి 74,696.67 వద్ద, నిఫ్టీ 22.05 పాయింట్లు జారి 23,409.45 వద్ద సెటిల్ అయింది. మిడ్‌క్యాప్ 0.36 శాతం, స్మాల్‌క్యాప్ 0.03 శాతం డౌన్ అయ్యాయి. అయితే సీఎస్ యూ బ్యాంకులు దుమ్మురేపి 1 శాతానికిపైగా లాభాల్లో నిలిచాయి.



# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుకు లక్ష లంచం.. సచివాలయంలో ఏసీబీ రైడ్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 10:**

తెలంగాణ సచివాలయంలో ఏసీబీ అధికారులు కిర్రాక్ ఆపరేషన్ చేపట్టారు. సీఎంఆర్‌ఎఫ్ సెక్షన్‌లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్.. రూ.2 లక్షల చెక్కు కోసం రూ.లక్ష లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో రంగంలోకి దిగిన అధికారులు గురువారం పక్కా ప్లాన్‌తో నిఘా పెట్టారు. సచివాలయంలోని దేవాలయం వద్ద డబ్బులు తీసుకుంటుండగా ఆపరేటర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని రూ.లక్ష స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం సీఎంఆర్‌ఎఫ్ సెక్షన్‌లోనూ సోదాలు చేశారు. ఈ లంచం వెనుక ఇంకెవరైనా ఉన్నారా? రెగ్యులర్ అధికారుల హస్తం ఉందా? అన్న కోణాల్లో ఏసీబీ దర్యాప్తు గరం గరం సాగుతోంది.



# నిమజ్జనంపై నో నిషేధం.. పుకార్లకు హైడ్రా ఫుల్ స్టాప్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 10**

: వినాయక నిమజ్జనాలపై సోషల్ మీడియాలో నడుస్తున్న పుకార్లకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. చెరువుల్లో గణేశ్ నిమజ్జనాలకు హైడ్రా వ్యతిరేకం కాదన్నారు. హైడ్రా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద కూడా ఎలాంటి
ఆంక్షలు లేవని స్పష్టం చేశారు. కేంద్రం నోటిఫై చేసిన నాలుగైదు సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే పరిమితులు ఉన్నాయన్నారు.

అమీన్‌పూర్, కాప్రా చెరువులు ఇందులో ఉన్నాయని తెలిపారు. మిగతా చెరువులు, జలాశయాల్లో నిమజ్జనాలు యథావిధిగా జరుగుతాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భక్తులకు ఇబ్బందులు లేకుండా 'బేబీ పాండ్స్' ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉత్సవాలు ప్రశాంతంగా, పర్యావరణహితంగా నిర్వహించాలని భాగ్యనగర ప్రజలను కోరారు.

# ఐదెకరాలు.. రూ.200 కోట్ల భూమి.. కేటీఆర్ ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 10:**



రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భూకేటాయింపుల ఆరోపణలతో గరం గరం అయ్యారు. సీఎం సోదరుడు కొండల్‌రెడ్డికి చెందిన షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.200 కోట్ల విలువైన ఐదెకరాలు కట్టబెట్టారని ఆరోపించారు. అసెంబ్లీలో ఇదే ఇష్యూపై ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారని మండిపడ్డారు. కేవలం రూ.లక్ష మూలధనం ఉన్న కంపెనీకి ఇంత ఖరీదైన భూమి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ భూ వ్యవహారంపై ఈడీ, సీబీఐ, ఐటీతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.



# ఫామ్‌హౌస్‌లో రియల్ ఎస్టేట్ బిజినెస్‌మన్ సూసైడ్!

## వెంచర్ లిటిగేషన్లు.. అప్పుల భారం.. సూసైడ్ నోట్‌తో గుబులు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 10:**

రంగారెడ్డి జిల్లా కందుకూరులో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, హోమ్ ల్యాండ్ సంస్థ అధినేత బాణాల రామ్‌రెడ్డి నేదునూరు గ్రామంలోని తన ఫామ్‌హౌస్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలంలో లభించిన సూసైడ్ నోట్ ఆధారంగా కేసు నమోదు చేశారు. 2018లో పటాన్‌చెరువు ప్రాంతంలో సుమారు 250 ఎకరాల వెంచర్ చేపట్టిన రామ్‌రెడ్డికి భూ వివాదాలు, లిటిగేషన్లతో ప్రాజెక్టు ఆలస్యమైనట్లు ప్రాథమిక సమాచారం. దీంతో అప్పుల భారం పెరిగి తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది. అయితే అసలు కారణాలపై అన్ని కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# స్పేస్‌లోనూ 'వసుధైవ కుటుంబకం'.. మోదీ ఫుల్ క్లారిటీ!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 10:**



అంతరిక్ష రంగంలో భారత్ వైఖరిని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. సేఫ్, సెక్యూర్, సస్టైనబుల్ స్పేస్ వ్యవస్థకు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. పారిస్‌లో జరుగుతున్న ఇంటర్నేషనల్ స్పేస్ సమ్మిట్‌ను ఉద్దేశించి వర్చువల్‌గా మాట్లాడిన మోదీ.. అంతరిక్ష కార్యకలాపాలు అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సాగాలన్నారు. స్పేస్‌లో అవకాశాలకు హద్దుల్లేవని, అదే టైమ్‌లో బాధ్యత అందరిపైనా ఉందన్నారు. తదుపరి తరం స్పేస్ రీసెర్చ్, డెవలప్‌మెంట్‌లో ఫ్రాన్స్‌తో పాటు ఇతర దేశాలు భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. 'వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్' స్ఫూర్తి అంతరిక్షానికీ విస్తరించాలని సూచించారు.

## రైల్వే లైన్లకు మోదీ సర్కార్ గ్రీన్ సిగ్నల్..

# ఏపీలో రూ.1,157 కోట్ల జోరు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 10:**



ఆంధ్రప్రదేశ్ రైల్వే మౌలిక వసతులకు ఎన్డీయే సర్కార్ భారీ బూస్ట్ ఇచ్చింది. రేణిగుంట--అరక్కోణం సెక్షన్‌లో 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఓకే చెప్పింది. ఇందులో ఏపీ పరిధిలో తిరుపతి, చిత్తూరు జిల్లాల మీదుగా 46 కి.మీ. లైన్లకు రూ.1,157 కోట్లు కేటాయించింది. కొత్త లైన్లు అందుబాటులోకి వస్తే తిరుపతి రూట్‌లో రైళ్ల రద్దీ తగ్గి టైమింగ్, కనెక్టివిటీ మరింత దుమ్మురేపనున్నాయి. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులతో పాటు సాధారణ ప్రయాణికులకు వేగవంతమైన ప్రయాణం సులువు కానుంది. సరుకు రవాణా స్పీడప్‌తో పరిశ్రమలు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా ప్రాజెక్టు బూస్ట్ ఇవ్వనుంది.

# భారత్ న్యూక్లియర్ పవర్ పెంచుకుంటోందా?.. అమెరికా అంచనాలు హాట్ టాపిక్!



**190 వార్‌హెడ్లు ఉన్నాయంట.. కొత్త మిస్సైళ్లపై ఫోకస్!**

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 10:**

భారత్ తన అణ్వాయుధ సామర్థ్యాన్ని క్రమంగా పెంచుకుం టోందని ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్ అంచనా వేసింది. హాన్స్ క్రిస్టెన్సెన్ రాసిన 'ఇండియాస్ న్యూక్లియర్ వెపన్స్–2026' కథనం ప్రకారం.. భారత్ వద్ద సుమారు 190 అణు వార్‌హెడ్లు ఉన్నట్లు అంచనా. వాణిజ్య ఉపగ్రహ చిత్రాలు, పబ్లిక్ డేటా ఆధారంగా ఈ లెక్కలు వేసినట్లు పేర్కొన్నారు. భారత్ గాలి, నేల, సముద్రం నుంచి ప్రయోగించగల అణు వ్యవస్థలను అభివృద్ధి చేస్తోందన్నారు. మరోవైపు 'నో ఫస్ట్ యూజ్' పాలసీకి భారత్ కట్టుబడి ఉందని గుర్తుచేశారు. కొత్త క్షిపణి వ్యవస్థలు అభివృద్ధిలో ఉండటంతో భవిష్యత్‌లో అణ్వాయుధాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది.

# బ్రిక్స్ కథ మాదే అంటున్న కాంగ్రెస్.. పాత జ్ఞాపకాలు రీకాల్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 10:**




భారత్‌లో ఈ వారాంతంలో బ్రిక్స్ సదస్సు షురూ కానున్న వేళ కాంగ్రెస్ పార్టీ పాత జ్ఞాపకాలను రీకాల్ చేసింది. తమ హయాంలో బ్రిక్స్ సదస్సును ఎలా నిర్వహించారో గుర్తుచేసింది. కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ 'ఎక్స్'లో పోస్టు చేస్తూ.. 2001లో బ్రిటిష్ ఆర్థికవేత్త జిమ్ ఓ'నీల్ 'బ్రిక్స్ ' పదాన్ని తెరపైకి తెచ్చారని తెలిపారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనాలను కలిపి ఈ పేరు పెట్టారని గుర్తుచేశారు. 2012లో భారత్ తొలిసారి బ్రిక్స్ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిందని, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ బ్రిక్స్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆలోచనను ప్రతిపాదించారని కాంగ్రెస్ పేర్కొంది.

# జిన్‌పింగ్ ఇండియా ఎంట్రీ.. ఏడేళ్ల తర్వాత ఢిల్లీకి చైనా బాస్!

## బ్రిక్స్ భేటీకి వస్తున్న జిన్‌పింగ్.. మోదీతో మళ్లీ ముఖాముఖి చాన్స్!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 10:**

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్ పర్యటన ఖరారైంది. ఈనెల 12, 13 తేదీల్లో ఢిల్లీలో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు హాజరవుతున్నట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించింది. ఏడేళ్ల తర్వాత జిన్‌పింగ్ భారత్‌లో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. ఇటీవల భారత్--చైనా సంబంధాలు కాస్త మెరుగుపడుతున్న వేళ ఈ పర్యటనకు ప్రాధాన్యత పెరిగింది. అంతకుముందు బిష్కెక్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మోదీ, జిన్‌పింగ్ ఒకే వేదికపై కనిపించి కరచాలనం చేసుకున్నారు. అయితే అధికారిక ద్వైపాక్షిక భేటీ మాత్రం జరగలేదు. ఇప్పుడు ఢిల్లీ బ్రిక్స్ వేదికగా ఇద్దరు నేతల భేటీపై అందరి చూపూ ఫోకస్ కానుంది..

# లాలూ ఫ్యామిలీకి కోర్టు షాక్.. ఐఆర్‌సీటీసీ కేసు ట్రయల్‌కు గ్రీన్ సిగ్నల్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 10:**



ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి షాక్ ఇచ్చింది. ఐఆర్‌సీటీసీ హోటల్ కాంట్రాక్టుల
మనీలాండరింగ్ కేసులో లాలూ, రబ్రీదేవి, తేజస్వీ యాదవ్ సహా 9 మందిపై అభియోగాలు నమోదు చేయాలని ఆదేశించింది. నిందితులపై మనీలాండరింగ్‌కు సంబంధించి బలమైన అనుమానాలున్నాయని న్యాయమూర్తి విశాల్ గోగ్నే పేర్కొన్నారు. రాజకీయ కక్ష సాధింపుతో కేసు పెట్టారన్న వాదనను కోర్టు తిరస్కరించింది. 2004--09లో లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో రాంచీ, పూరీ హోటల్ కాంట్రాక్టుల్లో అక్రమాలు జరిగాయని సీబీఐ ఆరోపించింది. తాజాగా ఈడీ కేసు ట్రయల్ దశలోకి వెళ్లగా, నిందితులు అక్టోబర్ 3న కోర్టు ముందు హాజరుకావాల్సి ఉంది.

# ట్రంప్ 'ఫ్రీ' పాలిటిక్స్.. అమెరికాలోనూ ఓటుకు నోటు కాదు.. డాలర్ల మాట!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 10**



: అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల వేళ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన హామీ ఇచ్చారు. రిపబ్లికన్లు హౌస్, సెనేట్ రెండింటినీ కంట్రోల్‌లో ఉంచేలా ఓటేస్తే.. ప్రతి వయోజన అమెరికన్‌కు 5,000 డాలర్ల డివిడెండ్ ఇస్తామని ప్రకటించారు. డల్లాస్ కార్యక్రమంలో ఈ హామీ ఇచ్చిన ట్రంప్.. డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది, ఎలా చెల్లిస్తారన్న దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. దీంతో ట్రంప్ హామీపై భారత్ స్టైల్ 'ఫ్రీబీస్ పాలిటిక్స్' పోలికలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే ట్రంప్ అప్రూవల్ రేటింగ్ పడిపోతున్న వేళ.. నవంబర్ మిడ్‌టర్మ్ ఎన్నికలు కీలకంగా మారాయి. మరి 5,000 డాలర్ల హామీ ఓట్ల బాక్సు నింపుతుందా అనేది చూడాలి.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/




## బిగ్‌బాస్ బ్యాగ్‌లో సీక్రెట్ ఇదే.. మైక్‌తో పాటు ఏం ఉందంటే!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 10:**

బిగ్‌బాస్ హౌస్‌లో కంటెస్టెంట్స్ మెడకు వేలాడే బ్యాగ్ చూస్తుంటాం కదా.. దాంట్లో కేవలం మైక్ ఒక్కటే ఉండదండోయ్.. ఈ 'మైక్ ప్యాక్' లేదా 'ట్రాన్స్‌మిటర్ బ్యాగ్'లో వైర్‌లెస్ మైక్ ట్రాన్స్‌మిటర్‌తో పాటు పవర్‌ఫుల్ బ్యాటరీలు ఉంటాయి. బట్టల కింద నుంచి సన్నటి వైర్ కాలర్ లేదా ఛాతీ దగ్గరున్న మైక్‌కు కనెక్ట్ అయి ఉంటుంది. హౌస్‌లో గుసగుస నుంచి గొడవ దాకా ఏ మాటా మిస్ కాకుండా రికార్డ్ చేయడమే దీని పని. అందుకే కంటెస్టెంట్లు స్నానం, స్విమ్మింగ్ టైమ్ తప్ప మిగతా టైమ్ అంతా బ్యాగ్ వేసుకోవాల్సిందే. మాట ఏదైనా.. రచ్చ ఎంతైనా బిగ్‌బాస్‌కు అన్నీ టంచన్‌గా రికార్డే!



## కిర్రాక్ డెనిమ్ లుక్‌లో.. నోరా భాజీ ధమాకా..!


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 10:**

మన నోరా ఫతేహి బొంబాయి నుంచి వచ్చి డెనిమ్ డ్రెస్సులో ఏక్ దమ్ మైండ్ బ్లాస్టింగ్ లుక్ ఇచ్చింది. వైట్ బ్యాక్‌గ్రౌండ్ ముందర కూర్చుని, లైట్ బ్లూ ఓవర్‌సైజ్ డెనిమ్ బ్లేజర్ తోటి చిరిగిన మినీ స్కర్ట్ వేసి చించపడేసింది..లోపల బ్లాక్ కలర్ 'బాల్‌మైన్ పారిస్' బ్రాలెట్, మెడలో మెరిసే సిల్వర్ నెక్లెస్, చేతులకు ఉంగరాలు తొడిగి పూరా ఖతర్నాక్ గ్లామర్ కార్ఖానా ఓపెన్ చేసింది. ఈ గ్లామరస్ పోజులు చూసి పబ్లిక్ "క్యా చీజ్ హై యారో, ఫుల్ కిర్రాక్ హై" అని దివానా అయిపోతున్నారు. కళ్ళు తిప్పుకోకుండా చేసే ఈ ఖతర్నాక్ బైట్ చూస్తే ఎవరైనా సరే ఫ్లాట్ అవ్వాల్సిందే మరీ..

## లెహంగాలో రిద్ధి రచ్చ.. గ్లామర్‌లో మస్త్ కిరాక్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 10:**

ఎత్నిక్ లుక్‌లో రిద్ధి కుమార్ దుమ్మురేపుతోంది. ముదురు గులాబీ లెహంగా మీద పూల జరీ, సీక్విన్ వర్క్‌తో అదిరిపోయే నజాకత్ చూపించింది. దానికి మ్యాచింగ్ బ్లౌజ్, ట్రాన్స్‌పరెంట్ దుపట్టా, పొరలుగా వజ్రాల హారం, చేతినిండా గాజులతో సూపర్ హుందాగా మెరిసింది. ఊదా రంగు వెల్వెట్ సోఫాపై కూర్చున్న రిద్ధి లుక్ చూసినోళ్లు 'వావ్.. క్యా బాత్ హై!' అనాల్సిందే. ట్రెడిషనల్ స్టైల్‌కు మోడ్రన్ గ్లామర్ జోడించి అందరి చూపులూ తనవైపే తిప్పుకుంది.



## యోగితా సొగసు.. ఇండోర్‌లో మస్త్ నజారా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 10:**

ఇండోర్ లుక్‌లో యోగితా బిహానీ మస్త్ అట్రాక్షన్‌గా కనిపిస్తున్నారు. సింపుల్‌గా, హుందాగా కూర్చుని తన నజాకత్‌తో చూపుల్ని కట్టిపడేశారు.

ఎలాంటి హడావుడి లేకుండా కూల్ పోజ్‌లో ఇచ్చిన పోర్ట్రెట్‌లో ఆమె సొగసు ఫుల్‌గా హైలైట్ అయింది. యోగితా లుక్‌లోని హాయినిచ్చే అందం చూసి.. ..వావ్.. క్యా నజారా హై అనాల్సిందే.



## భార్య లవ్‌కి భర్త ఓకే... ప్రియుడితోనే పెళ్లి!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 10:**



లక్నో మలిహాబాద్‌లో ఓ భలే ఇంట్రెస్టింగ్ లవ్ స్టోరీ బయటపడింది. ఏడాది క్రితమే పెళ్లైన పీఆర్‌డీ జవాన్ భార్య.. కొన్నాళ్లకు ప్రియుడితో కలిసి వెళ్లిపోయింది. పోలీసులు ఆమెను ప్రియుడితో పట్టుకుని స్టేషన్‌కు తీసుకొచ్చారు. కుటుంబసభ్యులు ఎంత నచ్చజెప్పినా.. 'నాకు ప్రియుడితోనే జీవితం కావాలి' అని ఆమె క్లియర్‌గా చెప్పింది. దీంతో భర్త కూడా ఆమె ఇష్టాన్ని గౌరవించి, బలవంతం చేయకుండా విడిపోవడానికి ఒప్పుకున్నాడట. ఇరు కుటుంబాల సమ్మతితో న్యాయపరమైన ప్రక్రియ పూర్తి చేసి, స్థానిక ఆలయంలో ప్రియుడితో ఆమెకు పెళ్లి జరిపించారు. ఏడడుగులు వేసిన జంటను ఆ తర్వాత కలిసి పంపించారు. ఈ వ్యవహారంపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

## సర్దార్-2లో కార్తీ దమ్ము.. సెకండాఫ్‌లో మాత్రం డల్‌మ్ము!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 10:**




కార్తీ డబుల్ రోల్‌లో వచ్చిన 'సర్దార్ 2' స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా ఓకే అనిపిస్తుంది. ఫస్టాఫ్‌లో 'మిషన్ డోకు' మిస్టరీ, ఏజెంట్ వార్లస్ ఎపిసోడ్‌తో క్యూరియాసిటీ బాగానే పెంచాడు డైరెక్టర్ పీఎస్ మిత్రన్. భారీ యాక్షన్ సీన్లు, జపాన్ బ్యాక్‌డ్రాప్ హైప్ ఇస్తయ్. కానీ సెకండాఫ్‌లో కథనం బాగా స్లో అయి, పజిల్ గేమ్‌లా సాగడంతో కాస్త బోర్ కొడుతుంది. క్లైమాక్స్ యాక్షన్ మాత్రం మాస్ జనాలకు ఫుల్ దావత్. తండ్రీకొడుకులుగా కార్తీ అదరగొట్టగా.. విలన్ ఎస్.జే.సూర్య తనదైన యాటిట్యూడ్‌తో హైలైట్ అయ్యాడు. మాళవిక మోహనన్ యాక్షన్‌లో ఇరగదీసింది. శ్యామ్ సీఎస్ బీజీఎం యాక్షన్‌కు మంచి ఎలివేషన్ ఇచ్చింది. ఓవరాల్‌గా ఫస్టాఫ్ ఫుల్ మజా.. సెకండాఫ్ కాస్త స్లో.. సినిమా యావరేజ్!





## నాని నయా దావత్.. తమిళ డైరెక్టర్‌తో జోడీ ఫిక్స్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 10:**

నేచురల్ స్టార్ నాని ఇప్పుడు 'ది ప్యారడైజ్' పనుల్లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా మీద ఫ్యాన్స్‌లో భారీ అంచనాలే ఉన్నాయి. ఇదిలా ఉండగా.. నాని నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై ఫిల్మీ దునియాలో ఓ కొత్త టాక్ షికారు చేస్తోంది. 'డాన్'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న తమిళ డైరెక్టర్ సిబి చక్రవర్తితో నాని జోడీ కట్టబోతున్నాడట. కథా చర్చలు కూడా సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ అయ్యాయనే టాక్. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం సినిమా డెవలప్‌మెంట్ స్టేజ్‌లో ఉండగా.. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే ఛాన్స్ ఉందట. నాని--సిబి కాంబో అంటే.. ఫ్యాన్స్‌కు ఫుల్ ఖుషీనే!

## భార్య పోయిందని భర్త గుండె ఆగే ... లాలాగూడలో విషాదం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 10**

: లాలాగూడలో దిల్‌ను కలిచేసే విషాదం చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో లక్ష్మి (25) ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం తెలిసి తీవ్ర మనస్తాపానికి గురైన భర్త శరణప్ప (30) కొద్దిసేపటికే నడుస్తున్న రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డాడని సమాచారం. రాయచూర్‌కు చెందిన ఈ దంపతులు హైదరాబాద్‌లో చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వరుసగా జరిగిన రెండు విషాద ఘటనలతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. అసలు కుటుంబ కలహాలకు కారణమేంటి? లక్ష్మి నిర్ణయం వెనుక పరిస్థితులేంటి? శరణప్ప ఎందుకు ఈ దారుణ నిర్ణయం తీసుకున్నాడు? అనే కోణాల్లో లాలాగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు.



## ఏఐలో కొత్త దావత్.. జీపీటీ 6 ఆస్ట్రాతో ఓపెన్ ఏఐ దుమ్మురేపోంది!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 10:**

ప్రపంచ ఏఐ దునియాలో ఓపెన్ ఏఐ మరోసారి రచ్చ లేపింది. సంస్థ కొత్తగా జీపీటీ6 అస్ట్రాతో తీసుకొచ్చింది. కంప్యూటర్‌ను స్వయంగా ఆపరేట్ చేయడం, కోడింగ్, రీసెర్చ్, సైన్స్, సైబర్ సెక్యూరిటీతో పాటు క్లిష్టమైన పనులను మల్టీ-స్టెప్‌గా పూర్తి చేయడంలో ఇది దూసుకుపోతోందట. .ఎశీఎరిళి18)

ఫార్ములు ఫిల్ చేయడం, డేటా అనాలిసిస్, డాక్యుమెంట్లు-- స్ప్రెడ్‌షీట్లు తయారు చేయడం లాంటి పనులు కూడా చేయగలదు. సైబర్ సెక్యూరిటీలో దీని సామర్థ్యం క్రిటకల్ స్థాయికి చేరిందని ఓపెన్ ఏఐ చెబుతోంది. అందుకే సేఫ్టీ మానిటరింగ్ కూడా మరింత టైట్ చేసింది.




ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396